


వచ్చాడు. ఆవిడకు కళ్ళు కనిపించవు. చూసే వారికి కొడుకు తిట్లు, కోడలు వేసే మొట్టికాయలు చూసి ఆవిడ ఎందుకు దాటిపోదా అనిపిస్తుంది. ఎంత వినకూడదు అనుకున్నా ఆ తిట్లూ అవీ చెవిని పడుతూనే ఉంటాయి. ముసలితనం వచ్చాక బ్రతకడం దండగ అని నిర్ణయించిన సరస్వతి లాటి వారికి ముసలితనం రాదా? వస్తే నిజంగా చచ్చిపోతారా ?!

పురాణాల్లో కానీయండి, గుళ్ళలో కానీయండి, సినిమా హాల్సులో కానీయండి—తెల్లవారి లేస్తే మన కళ్ళముందు ఇటువంటి సంఘటనలు కోకొల్లలు. కొన్ని వింటున్నాం, మరి కొన్ని కళ్ళారా చూస్తున్నాం. ఎక్కడ ఉందీ లోపం? కొడుకుల్ని కన్న తల్లులలోనా? కోడళ్ళను కట్టుకున్న కొడుకుల్లోనా? లేక పరాయి ఇంటినుంచి వచ్చిన ఆడపిల్లలలోనా? డెబ్బయి అయిదు శాతం ఇళ్ళలో ఈ రోజుల్లో ఎదురయ్యేది ఎక్కువగా ఈ సమస్యే. అలా పెద్ద వయసులో అమ్మను, నాన్నను వేరేగా వదిలేస్తే వారు ఏమవుతారు అని ఆ కొడుకులకు ఎంతమాత్రంగా అయినా ఆలోచన ఉందా? కొందరు పడక, ఇంట్లోంచి పంపేసి కొంతయినా పుణ్యం కట్టుకుంటున్నారు. ఇంటిచాకిరి, వంట పనితోపాటు కొడుకు, కోడలు సినిమాలకు, షికార్లకు వెడుతూంటే పిల్లల సంరక్షణ చూస్తూ కూడా (ఆయాలాగా) రోజూ కోడళ్ళు సృష్టించే ప్రత్యక్ష నరకం అనుభవిస్తూ మగ్గిపోయే తల్లులు ఎందరో!

మనిషిగా పుట్టినందుకు తన విధులన్నీ నిర్వర్తించి కొడుకుల అండన, మనుమళ్ళ ముద్దుముచ్చటలలో పాలుపంచుకుని శేషజీవితాన్ని తృప్తిగా, ప్రశాంతంగా గడిపే అవకాశాన్ని ఎందరు కొడుకులు తమ తల్లితండ్రులకు కల్పిస్తున్నారీనాడు? కొడుకుల్ని కన్న తల్లి తండ్రులకు ఎప్పుడో ఒకనాడు ఇలాంటి సమస్య ఎదురవక తప్పదేమో? తన పిల్లలకు ఎదురు దెబ్బ తగిలితేనే గిలగిల లాడిపోయే కొడుకులకు, ఒకనాడు తమ తల్లి తండ్రులు కూడా తమకోసం ఇలాగే బాధ పడ్డారనే ఆలోచన అణుమాత్రం అయినా ఉంటే ఇందరు తల్లులకు ఇంత మనఃక్షోభ ఉండదేమో? కొడుకులు ఆఫీసర్లుగా రెండు చేతులా సంపాదిస్తున్నారు కానీ, కన్న తల్లి తండ్రులకు మాత్రం అసంతృప్తి తప్పటం లేదు. కొడుకుల ఔన్నత్యానికి తాము కారకులు అయి కూడా, అదే కొడుకులచేత తిరస్కరించబడి వంట మనుషులుగా, పని మనుషులుగా, చివరికి ముష్టివాళ్ళుగా తయారయిన తల్లులు ఎందరో !


“మా అబ్బాయి మంచివాడే కాని, కోడలే ఇలా ఆడిస్తూంది” అని వాపోయే తల్లులు కొందరు. పేగు తెంచుకుని పుట్టిన బిడ్డమీద కన్నతల్లిగా ప్రేమ చావక, నిందను తేలికగా కోడళ్ళపై నెట్టేస్తారు. అసలు మన బంగారం మంచిదయితే కంసాలిని అని ఏం ప్రయోజనం? కొడుకుల్ని అనలేక కోడళ్ళను ఆడిపోసుకునే అత్తలు కొందరు. కాకపోతే ఇందులో రెండు రకాలవారు ఉన్నారు. అత్తగార్లను సాధించే కోడళ్ళు ఉన్నారు. భార్యలు వచ్చాక తల్లి తండ్రులంటే గిట్టని వంశోద్ధారకులు ఉన్నారు.

ఒకరకంగా ఆలోచిస్తే ఈ తప్పంతా తల్లీ తండ్రులలోనే ఉంది. మగ పిల్లవాడు అంటూ వాడికి ఒక ప్రత్యేక స్థానం ఏర్పరిచి, ఆడపిల్లను ఆడపిల్లగానే భావించి ప్రతి విషయంలోనూ తేడాగా పెంచుతారు. వయసు రాగానే ఆ పిల్లను ఎవరికో ముడిపెడతారు. ఇంక మిగిలిన చీపురుపుల్లను దగ్గరినించి చిన్నమెత్తు బంగారంతోపాటు

# అపూర్వమైన సువాసన... పుష్కలమైన నురుగు...



## మీకే తెలుస్తుంది, యిది అత్యుత్తమ*నాణ్యమైనదని.




50 పైసల తగ్గింపు

సూపర్ పవర్
**చెక్***
డిటర్జెంట్ బిళ్ళ

| | |
|---|---|
| మామూలు ధర | రూ. ~~2.88~~* |
| చెక్ ప్రత్యేక ధర | రూ. 1.88* |

ఈ తగ్గింపు ప్రతి కొనుగోలుకు 6 సబ్బుల వరకు మాత్రమే పరిమితం.

అపూర్వమైన తాజా నిమ్మ సువాసన, దీనిని స్నానానికి వుపయోగించుదామా అనే కోరిక మీకు కలుగ చేస్తుంది.

చెక్ యొక్క పుష్కలమైన నురుగు మీ బట్టలను ఎంతో తెల్లగాను, మరియు ఎంతో ప్రకాశవంతముగాను చేస్తుంది.

ఇది గ్యారంటి యివ్వబడిన అత్యుత్తమ నాణ్యతకు చిహ్నం. డిటర్జెంట్ బిళ్ళ కొనే ప్రతిసారి మీరు యీ చిహ్నంకోసం చూడండి.

*పూర్తిగా తృప్తి కలుగనిచో సబ్బును తిరిగియిచ్చి సొమ్మును వాపసు పొందండి.

**చెక్ తో ఉతకండి, తేడా చెక్ చేయండి**


* స్థానిక పన్నులు అదనం.

ఆస్తులు, పొలాలు, ఇళ్ళు ముందుగానే కొడుకుల పేర పెట్టి తృప్తిగా ఊపిరి పీలుస్తారు. అంతే. ఆ కొడుకుల ప్రవర్తన పూర్తిగా మారిపోతుంది. ఎక్కడ సుఖపడిపోతున్నామో అన్నట్లు కొడుకుల పెళ్ళికోసం తాపత్రయం. పెళ్ళి జరగటం. కోడలు గృహ ప్రవేశం. అత్తగారు గడప దాటడం. వచ్చిన వయ్యారి భామకు ఎదురు చెప్పలేక కాని, నోటికి అడిసికాని తల్లి ఎలా ఉన్నా ఆ తనయుడికి అవసరంలేదు.

అసలు మగ ప్రేమకు, ఆడ ప్రేమకు ఎంత అయినా తేడా ఉంది. అదే ఆడపిల్ల అయితే తల్లిని బయటికి నెట్ట గలుగుతుందా? పదవ క్లాసు పాసయి ఏదో చిన్నపాటి ఉద్యోగం చేస్తున్న ఆడపిల్ల వచ్చే జీతంలో తల్లికి, చెల్లెళ్ళకు, తమ్ముళ్ళకు ఏం కొనాలా అని తపన పడు తూంటే, ఓవర్ టైముకు వచ్చిన డబ్బుతో భార్యకు ఏం కొనాలా అని ఉవ్విళ్ళూరుతాడు కొడుకు. భర్తను ఒప్పించో లేక అర్థించో తల్లిని తన దగ్గరికి చేర్చుకోవాలని ఆశపడే ఆడపిల్ల లెంతమంది లేరు? కాని, కూతుళ్ళకు ఉన్నంత ప్రేమ అల్లుళ్ళకు ఉంటుందా? అల్లుడు మంచివాడయితే అత్తగారికి ఆశ్రయం దొరుకుతుంది. లేకపోతే ఇంతే సంగతులు.

కొంతమందిని మీ కెంతమంది పిల్లలు అని అడిగితే మూడు ప్లస్‌లు, రెండు మైనస్‌లు అని చెపుతారు గర్వంగా. ఆడపిల్లల్ని మైనస్‌లుగాను, కొడుకులను ప్లస్‌లుగాను చెప్పుకునే వీరి గర్వం ఆ కొడుకు ఒక ఇంటివాడు కానంతవరకే. ఆ ప్లస్‌లే తమను ఇంట్లోంచి మైనస్ చేసిననాడు వారికి తెలుస్తుంది కొడుకుల సంగతి. కాని, పూర్తిగా పరిస్థితులు మారిపోయినాయి. ప్లస్‌లు మైనస్‌లుగా, మైనస్‌లు ప్లస్‌లుగాతిరగబడుతున్నాయి. ఆడ పిల్లలకు పెట్టినా, పెట్టకపోయినా—అయ్యో! అమ్మా, నాన్నా పెద్దతనంలో ఇలా బాధపడు తున్నారు అని జాలితో, కరుణతో, ప్రేమతో చేరదీస్తున్నారు. కాని, కొడుకుల్లో మాత్రం (కొంద రికి ) వెయ్యి కాగడాలు వేసి వెదికి చూసినా ఆ ఛాయలు మచ్చుకు కూడా కనపడవు. తల్లి తండ్రులు తమ ఆస్తులను కొడుకులకు, కూతు ళ్ళకు సమానంగా పంచిననాడు, కొడుకులు కాదన్నా నిర్భయంగా కూతుళ్ళ దగ్గర కాలం గడపవచ్చు. పుట్టి చచ్చినా పుత్రుడయితే చాలు అని మగపిల్లల కోసం ఆడపిల్లలను పెంచే తల్లి తండ్రులకు కొందరికయినా ఇలాటి విషయాలు కనువిప్పు కలిగిస్తాయి.

అదీ కాకపోతే తల్లి తండ్రులు తెలివిగా తమ ఆస్తి పాస్తులను తమ పేరనే ఉంచుకున్ననాడు పెద్ద వయసులో కొడుకులు తమను కాదు పొమ్మన్నా బాధపడక నిరాధారం కాకుండా తమ బ్రతుకుని నిశ్చింతగా గడపవచ్చు. అలా చేసిన నాడు కనీసం డబ్బుకోసమయినా కన్న పిల్లలు తల్లి తండ్రులను కాదనరు. ఒకవేళ కాదన్నా, కోడళ్ళు వస్తున్నారు జాగ్రత్త అని ఎంతమాత్రమూ భయపడవలసిన అవసరంలేదు. *


లేబిల్ చింపేయండి
ఇంట్లోపెట్టిన ఊరగాయ
అనే అనుకుంటారు.

ఔను మరి ఎందుకనుకోరు ? ఇంట్లో పెట్టుకున్న ఊరగాయలకుండే సహజ సువాసన, రుచి జయ ఊరగాయలకే ఉన్నాయి. కారణం ఏమిటో తెలుసా? జయఊరగాయలు మాత్రమే సాంప్రదాయంగా ఇంట్లో పెట్టు కున్నట్టు చేతితోనే తయారు చేయబడ్డాయి. అందులో రెండు రకాల కారప్పొడి కలిసి వుంది. ఒక పొడి రంగునిస్తే మరో పొడి ఘాటైన రుచి నిస్తుంది. అంతేగాక ఇతర దినుసులు కూడా సరియైన పాళ్ళలో నైపుణ్యము, అనురాగము మేళవించి కలిపేరు.

అందరికి నచ్చే జయ - అందరూ మెచ్చే ధర 500 గ్రాముల మామిడికాయ పచ్చడి సీసా రు. 9-75* మాత్రమే. 1 కిలో సీసా రు. 14-75*. అదాకు అసలు పేరు జయ. ఆవకాయ, నిమ్మకాయ, వెల్లుల్లి, పచ్చిమిరప, కొబ్బరి, కలగలుపు ఊర గాయలు, మామిడి క్రొత్త రకాలకు పెట్టింది పేరు జయ!

jaya
PICKLES
జయ ఊరగాయలు



* అమలులోవున్న ప్రకారము స్థానిక, పన్నులు అదనము.

ASSOCIATED/2346

తయారు చేసినవారు :
పంజాబ్ నైస్ ఫుడ్స్ అండ్ గుడ్స్ (ఇండియా)
1-10-72/6, బేగంపేట మెయిన్‌రోడు, హైదరాబాద్-500 016.